విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 10, సెప్టెంబర్ 2024 8 పేజీలు

ముగ్గురు ఎస్ఐలపై ఎస్పీ వేటు

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె ఎస్సై లోకేష్ రెడ్డి, ముదివేడు ఎస్సై దిలీప్ కుమార్, ములకలచెరువు ఎస్ఐ గాయత్రిపై ఆదివారం అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. రాజంపేట డిఎస్పి ఆఫీసుకు లోకేష్ రెడ్డి రాయచోటి డిఎస్పీ ఆఫీస్‌కు గాయత్రి పీలేరు డిఎస్పీ ఆఫీస్‌కు, దిలీప్ కుమార్‌లను అటాచ్ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. వీరు విధి నిర్వహణలో అలసత్వం వహించడంతో క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరిగింది.

మాపై వేధింపులు ఆపండి

-3లో

- జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మొరపెట్టుకున్న ఆశాలు
- వేధింపులు ఆపకపోతే సమ్మె తథ్యం
- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ ధర్నా

-2లో

డ్వాక్రా గ్రూపులో అవినీతిని ప్రశ్నించినందుకు..

అంగన్వాడి టీచర్, నర్స్ సభ్యురాలిపై దాడి

- సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా కేసు నమోదు
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- :కలెక్టర్ కు బాధితురాలి ఫిర్యాదు

విశాలాంధ్ర -రాయచోటి:

డ్వాక్రా మహిళా సంఘం గ్రూపులో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై ప్రశ్నించినందుకు ఆ గ్రూపులోని కొందరు మహిళా సభ్యురాళ్ళు మూకు మ్మడిగా దాడి చేసి హత్యాయత్నానికి ప్రయత్నించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే... అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణ పరిధిలోని ఉస్మాన్ నగర్‌కు చెందిన బి. కళ్యాణి 2019 సంవత్సరం నుండి మేరీ ఎస్ హెచ్ జి మహిళా సంఘంలో డ్వాక్రా సభ్యురాలిగా ఉంటున్నారు. అయితే ఆ గ్రూపులో గత 20 సంవత్సరాలుగా మొదటి లీడర్‌గా, అంగన్వాడీ టీచర్ గా పనిచేస్తున్న కందుకూరి నాగరత్నమ్మ సభ్యులందరి సంతకాలను ఫోర్జరీ చేసి గ్రూప్ సభ్యులకు తెలియకుండా -5లో

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు

- నిఘా నిమిత్తం మరిన్ని చెక్ పోస్ట్ ల ఏర్పాటు : కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: జిల్లాలో ఇసుక అక్రమంగా నిల్వ చేసినా, తరలించినా చట్టపరంగా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గనులు మరియు రవాణా శాఖ ఆధ్వర్యంలో ట్రాక్టరు, లారీ, టిప్పరు యజమానుల తో కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల కు ప్రభుత్వం ఇసుకను పూర్తిగా ఉచితంగా ఇస్తోంది. కేవలం నిర్వహణ చార్జీలు మరియు రవాణా చార్జీలు మాత్రమే వినియోగదారు చెల్లించా ల్సి ఉంటుంది. అయితే ఎక్కడైనా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం జిల్లాలో ఇసుక సరఫరా అమలు విధానాన్ని, సరఫరా సందర్భంగా వాహన చోదకులకు ఏమైనా సమస్యలు ఎదుకొం టున్నారా, వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, వాహన యజమానులతో పలు అంశాలలో చర్చించారు. ఇసుక బుకింగ్ నిమిత్తం త్వరలో ప్రభుత్వం ఆన్లైన్ విధానాన్ని తీసుకొస్తోం దని, అప్పటి నుంచి మరింత పటిష్ఠంగా ఇసుక సరఫరాను పర్యవేక్షణ చేయగలుగుతామని చెప్పా రు. వాహన యజమానుల సలహాలను కూడా పరి గణలోకి తీసుకుని ఇసుక సరఫరాలో నిఘా నిమి త్తం జిల్లాలో అవసరమైన చోట్ల మరిన్ని చెక్ పోస్ట్ ల ఏర్పాటు చేయాలని మైనింగ్, రవాణా, పోలీస్ అధికారులకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో చర్చించిన అంశాలకు సంబంధించి వాహన యజమానుల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు కూడా పరిశీలిస్తామని కలెక్టరు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనింగ్ అధికారి రవికుమార్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి భరత్, పోలీస్ అధికారు లు, ట్రాక్టరు, లారీ, టిప్పరు యజమానులు పాల్గొన్నారు.

నిమజ్జన ప్రాంతాల్లో ..

పటిష్ట భద్రత

కామనూరు వంతెన వద్ద నిమజ్జన బందోబస్తును పర్యవేక్షించిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలంలోని కామనూరు కుందు నది వంతెన వద్ద ఏర్పాటుచేసిన వినాయక నిమజ్జన బందోబస్తును జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సోమవారం పరిశీలించారు. ప్రొద్దుటూరు డిఎస్పి భక్తవత్సలంతో వినాయక నిమజ్జనం సందర్భంగా ఏర్పాటుచేసిన బందోబస్తు పై చర్చించారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సాధ్య మైనంతవరకు చీకటి పడక ముందే వినాయక విగ్రహాలను నిమజ్జనం జరిగేలా చూడాలని ఎస్పీ సూచించారు. నిమజ్జనానికి వెళ్ళే వాహనాల్లో చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు లేకుండా చూడాలన్నారు. మద్యం సేవించి నిమజ్జనం ఊరేగింపులో పాల్గొనకుండా పోలీసు అధికారులు తగు జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. అలాగే పోలీస్ అధికారులు నిర్దేశించిన ప్రాంతాల్లోనే గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు. కుందూ నదిలో నీరు ఎక్కువగా పారుతున్నందున నదిలోకి ఎవరు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. కుందునది వద్ద గజ ఈతగాళ్లు, అగ్నిమాపక, రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ వెంట డీఎస్పీతో పాటు రూరల్ సీఐ బాల మద్దిలేటి, ఎస్సై మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ధర్నా

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఆయాలకు 5 నెలలు,వాచ్మెన్ లకు 6 నెలలు పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే విడుదల చేయాలని సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించి స్పందనలో జిల్లా పరిషత్ సిఈవో సుధాకర్ రెడ్డి గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్ ఆయాలు, వాచ్మెన్ లకు జీతాలు అందక చిరుద్యోగులు విలవిలలాడతున్న పాలక ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. వీరంతా చిరుద్యోగులె విద్యా ప్రభుత్వశాఖలో పనిచేస్తున్నా మన్న పేరే తప్ప ఉద్యోగ భద్రత ఉండదు, నెలంతా పనిచేస్తే వచ్చేది రూ.6 వేలు మాత్రమే శ్రమదోపిడీకి చిరునామాగా మారిన చీరుఉద్యోగులను సర్కారు ముప్పుతిప్పలు పెడుతోందని నెలంతా పనిచేస్తే ఇవ్వా ల్సిన వేతనాలు,గౌరవభృతి, పారితోషికాలను చెల్లించ దం లేదన్నారు. ఒకటో తారీకున జీతాలిస్తామన్న ప్రభుత్వాలు 5, 6 నెలలు గడిచినా పరిస్థితిలో మార్పు రాలేదనీ నెలల తరబడి వేతనాలు కోసం ఎదురు చూస్తూ కాలం వెలిబుచ్చుతున్నారు. ఆవరణలో ఉన్న మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచడానికి గత 7 సంవత్సరాలు పైబడి 6000/-రూ వేతనంతో ఆయాలుగా (స్వీపర్లుగా) నియమించారని వీరికి అమ్మఒడి నిధుల నుంచి వేతనాలు చెల్లిస్తున్నారని వీరు చేసే పని పారిశుద్ధ్య కార్మికుల కన్నా ఎక్కువగా ఉన్నదని స్కూలు తెరిచినప్పటి నుంచి మూసే వరకు అక్కడే ఉంటున్నారని పారిశుద్ధ కార్మికుల వేతనం వర్తింపజేసి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి వందమంది విద్యార్థులకు ఒక స్కూల్ స్వీపర్ ఉండే విధంగాను, వాచ్మెన్, స్వీపర్స్ కు వేతనాల కొరకు ప్రత్యేకంగా బడ్జెట్ యందు నిధులు కేటాయించి నెలనెలా వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.వేణు గోపాల్, ఎల్.నాగసుబ్బారెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా, జిల్లా కార్యదర్శులు చాంద్ భాషా, లింగన్న, నగర కార్యదర్శి మద్దిలేటి ఆయా యూనియన్ నాయకురాళ్లు మంజుల,నాగలక్ష్మి,షకీరా భారతి,వెంకటమ్మ, మరియమ్మ పాల్గొన్నారు.

హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్ పీపుల్ వెల్ఫేర్ కౌన్సిల్ నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర -మదనపల్లి : హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ పీపుల్ వెల్ఫేర్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెం టుగా అనంత రామచంద్ర ఎన్నికయ్యారు. ఈ శుక్రవారం జరిగిన హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ పీపుల్ వెల్ఫేర్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల సమావేశంలో జరిగిన ఎన్నికల్లో జనరల్ సెక్రెటరీ, వైస్ ప్రెసిడెంట్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ పీపుల్ వెల్ఫేర్ కౌన్సిల్, ఆప్కో ప్రెసిడెంట్, విశ్రాంత డిఎంఓ ఏవీ రమణ అధ్యక్షతన శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీగా పూజల అర్జున్, వైస్ ప్రెసిడెంట్లుగా అనంత రామచంద్ర, మంత్రిబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందు లో భాగంగా వైస్ ప్రెసిడెంట్ అనంత (సొసైటీ) రామచంద్ర మాట్లా డుతూ తనను గుర్తించి అవకాశం ఇచ్చిన హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ పీపుల్ వెల్ఫేర్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చేనేత రంగం ఎదుర్కొం టున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లడమే కాకుండ, చేనేత రంగం మనుగడకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చేవిధంగా కృషి చేస్తామన్నారు. మదనపల్లి చేనేత రంగానికి గుర్తింపునకు కృషి చేస్తామన్నారు.

వైభవంగా గణేష్ నవరాత్రులు

విశాలాంధ్ర- సంబేపల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో గణపతి నవరాత్రులు సంధర్భంగా గణనాదులు కొలువు దిరారు వినాయక పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ రూపాల్లోని వినాయకులను ప్రతిష్టించి అంగరంగ వైభవంగా పూజలు చేస్తున్నారు మమ్మేలా రావయ్యా..అంటూ విఘ్నేశ్వరుడికి భక్తజనం స్వాగతం పలికి హారతులు పట్టారు వినాయక చవితి సందర్భంగా వాడ వాడల నెలకొన్న లంబోధరుడికి రకరకాల నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు అలాగే రోజూ అన్నదాన కార్యక్రమం లు , కోలాటాలు, హరికథలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో చిన్నా పెద్దా తేడా లేకుండా మండపాల వద్ద సందడి నెల్కొంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైభవంగా గణేష్ నిమజ్జనం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణం లో సోమవారం గణేష్ నిమజ్జన కార్యక్రమం వైభవంగా ఉత్సాహంగా జరిగింది మూడు రోజులపాటు పూజలు నిర్వహించి మధ్యాహ్నం వాడ వాడల అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఊరేగింపుగా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించారు ఊరేగిం పు కార్యక్రమం లో పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ యువకులు రంగులు చల్లుకుం టూ మేల తాళాలతో ఊరేగింపు కార్యక్రమం జరిగింది బద్వేల్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో కాలువపల్లె సర్పంచి పసుపులేటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం దగ్గర పసుపులేటి రమణయ్య తో కలసి సోమవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమము భారీ స్థాయిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కులుకు భజన కోలాటం సాంస్కృ తిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి బద్వేల్ పెద్ద చెరు వు సిద్ధగుటంలోని పెన్నా నది లో విగ్రహాలను నిమ జ్జన కార్య క్రమం నిర్వహిం చారు ఈ కార్యక్ర మంలో కేతిబోయి న నాగ య్యా రావ ణ బోయి న మురళి సంపతి వెంకట సుబ్బయ్య భక్తులు గణేష్ నిమజ్జన కమిటీ నిర్వాహ కులు యువకులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I **RUKSAR** D/O **SYED BASHA** and W/O **SHAIK EJAS,** residing at D.No 15-51-1, Balija Veedhi, Main road, B.Kothakota, Annamayya District, Ihave changed my name as **SHAIK RUKSAR** after Marriage.

దళిత, బీసీ కాలనీలకు స్మశానాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ నియోజ కవర్గం లోని ఏడు మండలాల్లో ఉన్న దళిత బీసీ మైనారిటీ ఎస్టీ కాలనీలకు స్మశానాలు ఏర్పాటు చేసి హద్దులు కనబరిచి ప్రహరీ గోడలు ఏర్పాటు చేయాలని సోమవారం నాడు బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారికి దళిత సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ దళితవాళ్లలో స్మశానాలు ఏర్పాటు ఉన్నప్పటికీ భూ కబ్జాదారుల చేతికి వెళ్లిపోయాయని వాటిని హద్దులు కనబరిచి దళితవాడలో స్మశానా లకు కేటాయించాలని వారు కోరారు. ముఖ్యంగా గోపవరం మండ లం శ్రీనివాస పురం లో 40 సంవత్సరాల నుండి దళితులు స్మశాన వాటికను ఉపయో గించుకుంటూ ఉంటే కొంతమంది భూ కబ్జా దారులు ఆ స్థలం మాది పట్టా అని చెప్పి వారిని బెదిరించడం జరిగిందన్నారు., అదేవిధం గా చెముదురు గ్రామంలో వనం పుల దిగుపాలెం మండలం, సిద్దవరం హరిజనవాడ, బి కోడూరు , సిరిగిరి పల్లె, కలసపాడ, పుల్లారెడ్డి పల్లె మండలం తదితర గ్రామాలలో స్మశానాలు లేక ఇబ్బంది పడుతు న్నారని తక్షణమే వాటికి హద్దులు ఏర్పాటు చేసి స్మశాన వాటిలో భారీ గోడలు నిర్మిం చాలని వారు డిమాండ్ చేశారు. ములపాటి పిచ్చయ్య, పరిగ వెంకటరమణ, కేశవయ్య, జకరయ్య, శికామణి, ఓ ఎస్ వి ప్రసాద్ , చెన్నయ్య, కోటపాటి రమణ పాల్గొన్నారు.

విశ్రాంత ఈవో నాగభూషణంరెడ్డికి పరామర్శ

విశాలాంధ్ర- వేంపల్లి: వేంపల్లె పంచాయతీ విశ్రాంత ఈవో నాగ భూషణం రెడ్డిని పలువురు టీడీపీ నాయకులు సోమవారం పరామర్శించారు. గతకాలంగా నాగ భూషణంరెడ్డి అనారోగ్యానికి గురయ్యారు. ఈ క్రమంలో ఇంటి వద్ద ఇంటి వద్ద ఉన్న నాగభూషణం రెడ్డిని స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టరు షబ్బీర్, ఆర్వి రమేష్, భాస్కర్, గంగాధర్, యాసిన్లు పరామ ర్శిం చారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని వారు నాగభూషణంరెడ్డికి సలహా ఇచ్చారు.

గణేష్ నిమజ్జనంలో అపశృతి

విశాలాంధ్ర- వేంపల్లి: గణేష్ నిమజ్జ నంలో అప శ్రుతి చేసుకు న్న సంఘట న సోమవారం వీరపునాయు నిపల్లె సమీపంలోని మొగమూరు వాగులో చోటు చేసు కుంది. సోమవారం గణేష్ నిమజ్జన వేడుకలు జరి గాయి. గణేష్ నిమజ్జనానికి వచ్చిన ఇరువురు వ్య క్తులు వాగులో గల్లంతయ్యా రు. వేంపల్లికి చెందిన రాజా, వంశీలుగా గుర్తిం చినట్లు పోలీసులు తెలిపారు. అయితే గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసు లు వెల్లడించారు.

పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య గణేష్ నిమజ్జనం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అదేశాల మేరకు రాజంపేట డిఎస్పి సుధాకర్ అద్వర్యంలో సోమవారం నియోజకవర్గంలో పటిష్ఠ పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం ఘనంగా జరిగింది.నిమజ్జన కార్యక్రమంలో ఎక్కడా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ సిఐ హెమసుందర్,రూరల్ సిఐ పసుపుల వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఎస్ఐ లు నవీన్ బాబు (రైల్వేకోడూరు),పి మహేష్ (ఓబులవారిపల్లి), రఘురాం (చిట్వేల్) వారి పోలీసు సిబ్బంది వినా యక నిమజ్జనం ఊరేగింపుపై అడుగడుగునా ప్రత్యే క నిఘా ఉంచారు. మంగంపేట చెరువు లో, శెట్టిగుంట,మాధవరంపోడు,ఎస్ కొత్తపల్లి ప్రాం తాలలోని కుంటలలో నిమజ్జనం చేశారు. నిమజ్జ నం ప్రదేశంలో పోలీసులు రక్షణ ఏర్పాట్లు చేశారు .ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా పోలీ సులు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. మండలం లో107 వినాయక విగ్రహాలకు పోలీసులు అను మతి ఇచ్చారు. గణేష్ విగ్రహాలను ట్రాక్టర్ పై ఉంచి రంగురంగుల విద్యుత్ దీపాలు పూలమా లలతో ముస్తాబు చేశారు.జనం మిద్దెలపై ఓపికగా నిలబడి ఉత్సాహన్ని వీక్షించారు. మొక్కుబడి ఉన్న వారు వినా యక వద్ద మండపాల వద్ద అన్నదాన కార్యక్ర మాలను చేపట్టి భక్తిని చాటుకున్నారు.

రామాపురంలో: మండలంలోని కసిరెడ్డి గారి పల్లె పంచాయతీ కొత్తపల్లిలో మండల కేంద్రమైన రామాపురంలో చిట్లూరు పంచాయతీ చిన్ని కాయల పల్లెలో మరో పలు గ్రామాలలో సోమవారం వినాయక

నిమజ్జనాలు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. వినాయక కమిటీ సభ్యులు ఆధ్వ ర్యంలో వినాయక చవితి సందర్భంగా పలు గ్రామా లలోని ప్రజలు ఉదయం నుంచే సాయంత్రం వరకు భక్తి భావంతో పూజలు నిర్వహించి టెంకాయలు సమర్పించారు. కొత్తపల్లిలో ఈసారి లడ్డు వేలం పాట బండారు శ్రావణ్ కుమార్ రూ 31, వేలు. బొడ్డులో ఐదు రూపాయలు బిల్లాకు మధినేని విజయ్.లోకేష్ లు రూ 12వేలు పాట పాడి దక్కించుకున్నరు. అలాగే చెరుకు వేలం పాట రూ 5201లకు పాడే వెంకటేష్ పాట పాడి దక్కించుకున్నారు. ఈ కార్య క్రమంలో భాలిశెట్టి రేఖం నారాయణ. ఆంజనేయు లు. రాజశేఖర్. రాజా.బండారు తిమ్మారెడ్డి. రవి. లక్ష్మీనారాయణ. బాబు. రమేష్.వెంకట రమణ. లక్ష్మయ్య.సుబ్బయ్య. తదితరులు పాల్గొన్నారు.

మైదుకూరులో: మైదుకూరు మండలం తిప్పి రెడ్డిపల్లె గ్రామం లో వినాయక చతుర్ధి సందర్భంగా 3రోజుల పూజలు నిర్వహించారు.వేలం పాటలో గణనాదుని లడ్డుని బైరిశెట్టి గురుప్రసాద్(ట్రిగర్)1లక్షా 40 వేల రూపాయలు,కలశం సెంబు ఉమ్మడిశెట్టి రాము 53 వేలకు , చెరకు గడలను కోటయ్యగారి గురుమోహన్ 23వేల రూపాయలకు, వెండి బిళ్ళను ఆకుల నడిపిసుబ్బారాయుడు11వేల రూపాయలకు దక్కించుకున్నట్లు విగ్నేశ్వర సేవా సంఘం నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. టీ కొత్తపల్లి లో వినాయకుని వద్ద భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం గణనాథులను నిమజ్జనంను గ్రామ సమీపంలోని ప్రధాన రహదారి కి దగ్గర లో బ్రహ్మాసాగర్ ప్రధాన కాలువ లో నిమజ్జనం చేశారు.

ఆప్కాస్ సిబ్బంది నిరసనకు ఏఐటీయూసీ సంఘీభావం

విశాలాంధ్ర -మదనపల్లి : మదనపల్లి ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రి లో పనిచేస్తున్న ఆప్కాస్ సిబ్బందికి పెండింగు లో ఉన్న వేతనాలు చెల్లించాలంటూ గత ఏడు రోజులుగా నిరసన తెలియజేస్తున్నారు. అయితే మెడికల్ సూపరింటెండెంట్ మరియు ఆప్కాస్ ఉన్నతాధికారులు వారి నిరసన లను ఏమాత్రం ఖాతరు చేయడం లేదని, తక్షణమే ఆప్కాస్ సిబ్బందికి పెండింగులో ఉన్న 13 నెలలు, మరియు ఏడునెలల వేతనాలు చెల్లించాలని ఏఐటీ యూసీ నాయకులు డిమాండ్ చేస్తూ సోమవారం ఏడవ రోజు నిరసన కొనసాగించారు. అధికారుల నిర్లక్ష్యం నశించాలంటూ ఏఐటీయూసీ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణప్ప, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల నాయకులు మురళి, జ్ఞానశేఖర్, జమీల్, అప్పానా, తులసి, మృదుల, ఉష, చంద్రిక, గంగాదేవి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి తరలిన గణనాధులు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం గణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దాదాపు 80 నుంచి 90శాతం గణనాధులు నిమజ్జనా నికి తరలారు. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు అన్ని గ్రామాలల్లో వినాయక ప్రతిమలను నెలకొల్పారు. మూడు రోజుల పాటు వినాయక ప్రతిమలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మూడో రోజు వినాయక ప్రతిమలను వారి అనుకూలతను బట్టి చెరువులు, వాగులు తదితర ప్రాంతాలల్లో గణేష్ నిమజ్జనం చేశారు.

లింగాలలో: లింగాల మండల వ్యాప్తంగా సోమవారం గణేష్ నిమజ్జన వేడు కలు అట్టహాసం గా నిర్వహించారు. ఈ వేడు కల సందర్భంగా రంగులు చల్లు కుంటూ డప్పు వాయిద్యా లతో చిందులు వేస్తూ సాగాయి. వినాయక చవితి వేడుకలను పురస్కరించుకుని మండల వ్యాప్తంగా సుమారు 80 వినాయక ప్రతిమలను నెలకొల్పినట్లు అధికారులు వెల్లడించారు. సోమవారం రోజున 60 విగ్రహాలను నిమజ్జనం తీసుకెళ్లారు. మిగిలిన 20 విగ్రహాలు వారి అనుకూలతను బట్టి నిమజ్జనం చేయనున్నట్లు గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఈ సందర్భంగా వెల్లడించారు.

గండిక్షేత్రంలో ఉద్యోగి రెడ్డెయ్యపై విషప్రయోగం?

విశాలాంధ్ర-వేంపల్లి: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో ఉద్యోగి రెడ్డెయ్యపై విషప్రయోగం జరిగినట్టు చర్చనీయాంశంగా మారింది. విశ్వసనీయ సమాచారం మేరకు రెడ్డెయ్య యదావిధిగా సోమవారం విధులకు హాజరయ్యారు. అయితే రెడ్డెయ్య వెంట తీసుకొచ్చిన వాటర్‌బాటిల్‌లో వంట మాస్టరు విషపూరితమైన ద్రావణం కలిపి ఉంటారన్న చర్చసాగుతోంది. వాటర్‌బాటిల్లో నీటిని తాగిన తర్వాత రెడ్డెయ్య వాంతులు వీరేచనాలు మొదలయ్యాయి. దీంతో వంటమాస్టరు ఏదో చేసి ఉంటాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నారు. ఇదిలావుండగా గండిక్షేత్రంలో చాలా కాలంగా ఉద్యోగుల మధ్య అంతర్గతంగా పోరు నడుస్తోంది. వంటమాస్టరు వెనుక మరెవరైనా ఉన్నారా అన్న కోణంలో విచారణ సాగుతున్నట్లు తెలుస్తోంది. రెడ్డెయ్యకు వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం వచ్చే రిపోర్ట్ కీలకంగానుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఏది ఏమైన గండిక్షేత్రంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరంగా స్థానికులు భావిస్తున్నారు. జిల్లా ఉన్నతస్థాయి రంగ ప్రవేశం చేస్తే అసలు విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. ఇలాంటి సంఘటనల వల్ల గండిక్షేత్రం అపవిత్రమవుతుందనే వాదన వినవస్తోంది.

మాపై వేధింపులు ఆపండి

జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మొరపెట్టుకున్న ఆశాలు

వేధింపులు ఆపకపోతే సమ్మె తథ్యం: ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లావ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని అధికారులు ఆశా కార్యకర్తలను భరించరాన్ని వేధింపులకు గురి చేస్తున్నారని అధికారుల వేధింపులు తక్షణం ఆపాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మరియు ఏపీ ఆశా వర్కర్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గుంటి. వేణుగోపాల్, యూనియన్ జిల్లా అధ్యక్షులు యు. మరియమ్మ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి శాంతమ్మ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద మొరపెట్టుకునే నిరసన తెలియజేసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం విలేక రుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఆశాల జనాభా ప్రకారం పని చేస్తున్నప్పటికీ అదనపు పని చేయాలని జమ్మలమడుగు మండలం మొరగుడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు ఆశాలపై భరించరాని ఒత్తిడిలు చేసి వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. మొరగుడి కేంద్రంలో కొంతమంది ఆశాలు సాలించుకున్నప్పటికీ ఇతరులతో వారి వేతనాలను అధికారులు విధుల నుండి వెళ్లిపోయిన ఆశాల ఖాతాలలో వేయించి ఏఎన్ఎంలు పనిచేపిస్తా ఉన్నారని ఆ పని కూడా ఆశాలపై రుద్ది ఆ వేతనాల ను కూడా కాజే చేస్తున్నారని అన్నారు. జిల్లాలో అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆశా కార్యకర్తల పైన అధికారులు, రాజకీయ నాయకులు వేధింపులు నివారించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారి దృష్టికి తీసుకుపోయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని తక్షణం కలెక్టర్ జోక్యం చేసుకొని వేధింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే సమ్మెకు దిగవలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి చంద్రశేఖర్ జిల్లా కోశాధికారి అమ్ములు, బాధిత ఆశా కార్యకర్తలు కుమారి, ఆదినారాయణమ్మ, లలితా, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

తెగుళ్లపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని గోపవరం మండల ము మడ కల వారిపల్లి రెవెన్యూ గ్రామం లో నీ బద్వేల్ మండలం అగ్రహారం కు చెందిన హన్మంతు సుబ్రమణ్యం, హన్మంతు వెంకటేశ్వర్లు అనే రైతుల వరి పొలాన్ని సందర్శించడం జరిగింది. సదరు పంటలో ఆకు ముడత (నాము,తెల్ల చీడ) , కాండం తొలుచు పురుగు గమనించ డం జరిగింది. లక్షణాలు: ఆకుముడత పురుగు ఆకు పైన పత్ర హరితాన్ని గోకి తినివేసి ఆకును చుట్టి వేస్తుంది. కిరణ జన్య సంయోగక్రియ సరిగా జరగక దిగు బడి దెబ్బ తింటుంది.దిగుబడి తగ్గు తుంది.నివారణ: నత్రజని ఎరువుల వాడకం తక్షణం నిలిపి వేయాలి తాడుతో లాగాలి, తద్వారా కు చుట్టలో ఉన్న పురుగు బయటకు వచ్చి చని పోతుంది. కాండం తొలుచు పురుగు: లక్షణాలు: మొవ్వు తొలిచి వేయడం వలన మొక్కను కొన పట్టుకొని లాగితే సులభంగా పైకి వస్తుంది. మొక్కలు ఎర్రగా మారి తగుల బెట్టి నట్లు అయి బోధ పీచులగా అవుతుంది.నివారణకు లింగాకర్షక బుట్టలు ఎకరాకు కనీసం 8 పెట్టి తల్లి పురుగుల ఉద్భృతి గమనించాలి.నత్రజని ఎరువుల వాడకం తక్షణం నిలిపి వేయాలి.పొటాష్ ను ఎకరాకు కనీసం 25 కిలోలు తక్షణం వాడాలి.రసాయనిక పురుగు మందుల వాడకం: కోరాజెన్ ఏ60 మిలి లీటర్ లు ఎకరాకు మొదటి సారి తదుపరి ఫ్లుబెండమైడ్ 50 మిల్లీ లీటర్ల మందు ఎకరాకు అవసరం.ఈ కార్యక్రమంలో గోపవరం రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు శ్రీ అక్కా బత్తుల విజయ్ కుమార్,రైతులు పాల్గొన్నారు.

భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రజలందరూ భక్తి భావాన్ని పెంపొందించుకొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి, టీటీడీ మాజీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. వినాయక ఉత్సవాలలో భాగంగా సోమవారం ఆయన పలు వినాయక మండపాలను సందర్శించారు. ఈ క్రమంలో పట్టణంలోని గాలివీడు రోడ్డు గణేష్ నగర్ నందు ఏర్పాటు చేసిన గణేషుని వద్ద రాంప్రసాద్, బాలయ్య, నాగరాజా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వారి ఆహ్వానం మేరకు ఆయన పాల్గొన్నారు. వినాయక ఉత్సవాల వద్ద అన్నదానాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈకార్యక్రమంలో గుంటూరు మహేష్, ఓట్స్ మనీ,శెట్టిపల్లి రామాంజి,పెదివిటి వెంకటేష్,నరేష్ బాబ్జి, బొల్లు చంద్రశేఖర్,ప్రభు,రెడ్డి,రంతుల్లా,ముజాహిద్ పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: మూడు రోజుల పాటు విశేష పూజ లందుకున్న గణ నాథులను సోమవారం భక్తులు నిమజ్జ నం చేశారు. ముందు గా పూజలు నిర్వహించి వాహ నాల్లో వినాయకులను ఊరేగింపుగా తరలిం చారు. బూడిది గుంటపల్లి , సోమల మల్లపల్లి జీవిఆర్ కాలనీ తదితర గ్రామా ల్లో యువకులు రంగులు చల్లు కుంటూ సాంస్కృతిక కార్యక్రమాల వెంకటేష్ ఆధ్వర్యంలో కోలాటం చెక్కభజనలు మధ్య నిమజ్జనంలో పాల్గొన్నారు. స్వామి వారికి నైవేద్యంగా పెట్టిన లడ్డులను వేలం పాట నిర్వహించారు. డీఎస్పీ ఆదేశాల మేరకు సీఐ కొండారెడ్డి ఎస్ఐ రవీంద్ర పోలీసు బందోబస్తు నిర్వహించారు.

వినాయకుడి లడ్డు రూ.71వేలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధి లోని తుమ్మలపల్లె గ్రామం రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన కార్యక్ర మం సోమవారం అంగరంగ వైభవం గా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన గణేషుడి లడ్డు వేలంలో హెచ్చుగా పాడి రూ.71 వేలకు గ్రామానికి చెందిన బూచుపల్లి శివశంకర్‌రెడ్డి దక్కించుకున్నారు.

బైకు ఢీకొని యువకునికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర -మదనపల్లి : గుర్తు తెలియని స్కూటర్ ఢీకొని ఓ యువకుడు తీవ్రంగా గాయ పడినట్లు ములకల చెరువు ఏఎస్ఐ నజీర్ భాష తెలిపారు. వారి వివరాల మేరకు ములకలచెరువు మండలం, దుస్సానోళ్లపల్లెకు చెందిన జి.రమేష్(33) సోమవారం వేకువ జామున తన వ్యవసాయ బోరు దగ్గర కు బైకులో బయలుదేరాడు. స్కూటర్ మార్గ మధ్యంలోని తంబళ్లపల్లె - ములకలచెరువు రోడ్డు, కరెంటు ఆఫీసు వద్ద వెళుతున్న రమేష్ బైకును గుర్తు తెలియని మరో బైక్ ఢీకొని వెళ్లి పోయింది. గాయపడిన రమేష్‌ను స్థానికులు గుర్తించి 108లో వెంటనే మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

యాసిడ్ తాగి వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర- మదనపల్లి : యాసిడ్ తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న విషాదకర ఘటన మదనపల్లె లో సోమవారం ఉదయం వెలుగు చూసింది. రెండవ పట్టణ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టణంలోని పుంగనూరు రోడ్డు, బసినికొండ లో ఉండే శివ పెళ్లిళ్లకు పూల డిజైనింగ్ చేసే పనులు చేస్తాడు. ఈ క్రమంలో అర్డర్లు ఎక్కువ ఉండడంతో భార్య భారతి(34) వినాయకుని పండుగ కోసం పుంగనూరు లోని పుట్టి నింటికి పోవాలని భర్తను కోరడంతో అతను నిరాకరించాడు. దీంతో మనస్తాపం చెందిన ఆమె ఈ నెల 7 రాత్రి ఇంట్లో ఉన్న యాసిడ్ తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి బాధితురాలిని స్థానికంగా ఉన్న ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్పత్రులలో వైద్యం చేయించారు. పరిస్థితి విష మించడంతో స్థానిక డాక్టర్ల సలహా మేరకు భారతిని తిరుపతి స్విమ్స్‌కు తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందింది. టూ టౌన్ సిఐ రామచంద్ర ఆదేశాల మేరకు ఏఎస్ఐ రమణ తిరుపతికి వెళ్లి ప్రతిదానికి పోస్టుమార్టం నిర్వహించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నిమజ్జనానికి తరలిన బొజ్జ గణపయ్య

విశాలాంధ్ర- రామసముద్రం : శనివారం నుండి మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక చవితి పండుగ ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో బుద్ధ గణపయ్యను పూజించి తమ మొక్కులు తీర్చుకున్నారు. పెద్ద ఎత్తున ఘనపయ్యను నిమజ్జనం చేశారు పోలీసులు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ:: కడప విభాగం

షార్ట్ టెండరు ప్రకటన

Tender Notice No. O5/EE/RIC/ 2024-25 Date: 09.09.2024

వైఎస్ఆర్ జిల్లా యందు 30.00లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 01 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండరు షెడ్యూలు దరఖాస్తు తేది 12.09.2024 టెండరు స్వీకరణకు చివరి తేదీ 17.09.2024 మ॥ 3.30 గంటల వరకు .

మిగతా వివరములకు కార్యాలయ పనివేళ యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది. సం/- కార్యనిర్వాహక ఇంజనీర్

న్యూస్ పేపర్ చదవడం అలవర్చుకోండి

విశాలాంధ్ర -సుండుపల్లె: విద్యార్థులు చిన్నతనం నుండే న్యూస్ పేపర్ చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ బడులలో విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తేనే ప్రభుత్వ బడులు మరింత బలోపేతం అవుతాయని మండల విద్యాశాఖ అధికారులు వెంకటేష్ నాయక్,రవీంద్ర నాయక్ లు తెలిపారు. సోమవారం మండలంలోని రాయవరం ప్రాథమిక పాంశాలలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన మూడే. సిద్దు నాయక్ ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ బడుల్లో మెరుగైన విద్యను ఉపాధ్యాయులు అందిస్తున్నా రని, విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని తెలియజేశారు. పల్లెల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ బడుల యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తెలియజేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు అమ్మనాయక్, పార్వతమ్మ, పిఆర్టియూ మండల అధ్యక్షుడు నాగరాజు నాయక్, ఎస్టియూ నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి, ఆరిపుల్ల ఉపాధ్యాయులు శ్రీరాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజా సమస్యలపై వచ్చిన ఫిర్యాదులు పై పరిష్కారం కొరకు తక్షణమే పరిష్క రించేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం కడప, నగరపాలక సంస్థ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నేడు మీకోసం కార్యక్రమం కడప నగరపాలక వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె రాకేష్ చంద్రం తో పాటు శాఖాధిపతులు, నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల ఫిర్యాదులు, విన్నతులను స్వీకరించారు. కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలను విపులంగా చర్చించారు. అదనపు కమిషనర్ సకాలంలో సమస్యలు పరిష్కరించడంలో నగరపాలక సంస్థ యుక్త శ్రద్ధ చూపుతుందని తెలిపారు. కడప నగర పాలక సంస్థ ప్రజల సహకారంతో నగరాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్లేందుకు నిశ్చయంగా కృషి చేస్తుందని అదనపు కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు , మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ సిటీ ప్లానర్ సూరజ్ , శాఖధిపతులు, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలం కేటాయించండి

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రంలోని స్థానిక పెద్దూరు బ్రాహ్మణ వీధిలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయప్రాంగణంలో మరుగుదొడ్ల నిర్మాణానికి తగిన స్థలం కేటాయించాలని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తాసీల్దార్ కు విజ్ఞప్తి చేశారు.సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తాసీల్దార్ భాగ్యలతను కలసిన కమిటీ సభ్యులు దేవాలయంలో మౌళిక వసతుల కల్పనకై వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ దేవాలయంలో మరుగుదొడ్లు లేక భక్తులు, మహిళలు, చిన్నపిల్లల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తగిన స్థలం కేటాయిస్తే నిర్మాణం చేపడతామని తెలియజేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన తాసీల్దార్ స్థల కేటాయింపును పరిశీలించాలని విఆర్వో ను ఆదేశించారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు రిషికేశ్, హరికృష్ణ, వీరారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు కృత్రియ పరికరాల క్యాంపు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని మున్సిపల్ పార్క్ నందు సోమవారం నాడు ఉదయం "ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల సేవా సొసైటీ" ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ అప్జల్ మాట్లాడుతూ ఈనెల 26, 27 తేదీలలో ప్రొద్దుటూరు పట్టణం నందు ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయం నందు దివ్యాంగులకు కృత్రిమ పరికరాల క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు ప్రతి దివ్యాంగుడు "యూడిఐడి" కార్డును కలిగి ఉండాలని, కాబట్టి ప్రతి ఒక్కరు మీ యొక్క యూడీఐడీ కార్డు అందుబాటులో ఉందో లేదో చెక్ చేసుకొని ఒకవేళ లేని ఎడల మీ పరిధిలోని నెట్ సెంటర్‌కు వెళ్లి యూడిఐడి కార్డును చేయించుకోవాల్సిందని తెలిపారు. పూర్తి స్థాయి వికలత్వం 80% కంటే ఎక్కువ వికలత్వం కలిగిన వారి, నీలిరంగు యూఐడి కార్డ్స్, 80% కంటే తక్కువ ఉన్న వాళ్లందరికి పసుపు రంగు యూడిఐడీ కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఉన్నటువంటి యూడీఐడీ కార్డుల్లో చాలా తప్పులు ఉన్నాయి, ఒకరి ఫోటో బదులుగా మరొకరు ఫోటోలు తప్పులు పడటం, సవరించు కోవడానికి ఆన్‌లైన్‌లో అవకాశం కల్పించాలని ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాలని తెలిపారు. యూడిఐడి కార్డును అప్లై చేసుకోవడానికి నెట్ సెంటర్ వద్దకి ఎమెడికల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్ తీసుకువెళ్లి కొత్త యూడిఐడి కార్డు ఎన్రోల్ చేసుకున్న కూడ వాళ్లు కూడ అర్హులవుతారు అన్నారు. కాబట్టి ఖచ్చితంగా మీ పరిధిలోని నెట్ సెంటర్‌కు వెళ్లి అప్లై చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల సేవా సొసైటీ అప్జల్, ఖాజా మొహిద్దీన్, రషీద్, మహేష్‌కుమార్, అంజి మరియు దివ్యాంగులు పాల్గొన్నారు.

స్వర్ణకారుల సంఘం అధ్యక్షులుగా ఇలియాస్ భాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు స్వర్ణకారుల సంఘం అధ్యక్షులుగా ఇలియాస్ భాషను స్వర్ణకార సభ్యులు ఎన్నుకున్నారు. సోమవారం నాడు స్థానిక ప్రొద్దుటూరు తాలూకా స్వర్ణకారుల సంఘం సభా భవన్ లో నూతన అధ్యక్షులుగా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రొద్దుటూరు స్వర్ణకారుల సంఘం 1969లో ఏర్పాటు చేశారన్నారు. అప్పటినుండి అధ్యక్షులుగా పనిచేసిన ప్రతి ఒక్కరు సంఘం అభివృద్ధికి స్వర్ణకారుల సంక్షేమానికి కృషి చేశారని తెలిపారు. ప్రధానంగా ప్రొద్దుటూరు తాలూకా శాఖలో 3800 మంది స్వర్ణకారులు ఉన్నారని అన్నారు. స్వర్ణకారులకు ఏ సమయంలోనూ ఎలాంటి సమస్య వచ్చినా పెద్దలతో కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కార్యదర్శిగా వీరయ్య, కోశాధికారిగా మౌలాలి ప్రమాణ స్వీకారం చేశారు. వీరితోపాటు ఉపాధ్యక్షులుగా ఐదు మంది, కార్యదర్శులుగా ఐదు మంది ప్రమాణం చేశారు. అనంతరం 56 మంది పాలక వర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో శరాబు వ్యాపారుల సంఘం అధ్యక్షులు కొప్పర్తి మధుసూదన్ రావు, స్వర్ణకారుల సంఘం మాజీ అధ్యక్షులు ఉప్పర మురళీతో పాటు పెద్ద ఎత్తున స్వర్ణ కారులు పాల్గొన్నారు.

తుమ్మలపల్లె పంచాయతీకి దిక్కెవరూ..!

సెలవులో గ్రామ సర్పంచ్- ఉప సర్పంచ్ రాజీనామా- పనులపై ప్రతిష్టంభన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని తుమ్మలపల్లె గ్రామ పంచాయతీకి పెద్ద దిక్కు లేకుండా పోయింది. గ్రామ సర్పంచ్ దీర్ఘకాలిక సెలవు పై వెళ్లిపోవడం, ఉప సర్పంచ్ రాజీనామా చేసి ఉండడంతో పంచాయతీ నిర్వహణ లోపభూయిష్టంగా మారిందని గ్రామ ప్రజలు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. సర్పంచ్ సెలవు, ఉప సర్పంచ్ రాజీనామా వెనుక రాజకీయ కారణాలు ఉన్నప్పటికీ ప్రస్తుతం గ్రామంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతిష్టంభన నెలకొందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. పంచాయతీ కార్యదర్శి విధులు నిర్వహిస్తున్నప్పటికీ విశేష అధికారాలు లేకపోవడంతో తక్షణ సమస్యల పరిష్కారం కూడా కరువవుతోందని పలువురు గుర్తుచేస్తున్నారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వ్యవస్థకు సంబంధించి పైపులైన్ల లీకేజీ మరమ్మత్తు పనులు ఇతరత్రా వ్యయాలకు సంబందించిన బిల్లుల మంజూరు వంటి కీలక అంశాలపై జాప్యం జరుగుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారికి బాధ్యతలు అప్పగిస్తే ప్రయోజనం:

గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఇతరత్రా వ్యవహారా లు సవ్యంగా జరగాలంటే ప్రత్యేక అధికారి ని నియమించడం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని గ్రామా నికి చెందిన ఎన్డీఏ కూటమి నాయ కులు బూచుపల్లి గంగాధర్‌రెడ్డి సూచించారు. ఈ విషయా న్ని ఇదివరకే స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు పోవడం జరిగిందన్నారు. వాస్తవ పరిస్థితులను గుర్తించి ప్రత్యేక అధికారిని నియమించాలని ఆయన కోరారు.

బిజెపి సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన

విశాలాంధ్ర -సుండుపల్లె: మండలంలో బిజెపి సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా చుండుపల్లె మండల కమిటీ అధ్యక్షుడు %ా% నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలు స్వచందంగా పాల్గొని సభ్యత్వం నమోదు చేసుకొన్నారు.. కార్యక్రమానికి రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ స్వామి అతిథులు గా పాల్గొని మాట్లాడుతూ దేశం అభివృద్ధి అన్నివిధాలుగా నరేంద్రమోడీ నాయకత్వంలో ముందుకుపోతుందన్నారు, స్పందన బాగా వస్తున్నదని ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా బీజేపీ తిరిగి నిలబెట్టుకొంటుందన్నారు, రాష్ట్రంలో కూటమి మంచిపాలన వైపు అడుగులు వేస్తున్నదన్నారు. , మండల అధ్యక్షుడు నాగరాజ, జిల్లా కార్యవర్గ సభ్యులు రాచరాయుడు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ సుబ్బరాజు, మండల ఉపాధ్యక్షుడు రెడ్డయ్య అచారి, ఆంజనేయులు మండల ప్రధాన కార్యదర్శి నాగమునయ్య, సీనియర్ నాయకులు గోపాలరాజు, సత్యం నాయుడు, %ా% మోర్చా క్రిష్నా నాయక్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర- సుండుపల్లి: మండలం జి రెడ్డివారిపల్లి గ్రామ పంచాయతీ కొరివివాండ్లపల్లిలో వినాయక నిమజ్జనం సందర్భంగా కలిశెట్టి మనోహర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి కొరివి వాండ్ల పల్లి గ్రామస్తులే కాక చుట్టుపక్కల ప్రాంతాల వారు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సిద్దయ్య, శ్రీధర్,భూషణ, రాజశేఖర్, దేవేంద్ర, రవీంద్ర,వేణు పాల్గొన్నారు.

రూ.లక్ష పలికిన గణేష్ లడ్డు

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురంలో నిర్వహించిన గణేష్ లడ్డు వేలంపాటలో రూ.లక్ష పలికింది. గణేష్ ఉత్సవాలలో భాగంగా ఇక్కడ ఏర్పాటు చేసిన మండపంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. సాధారణంగా గణేష్ లడ్డు వేలంపాట నిర్వహించడం పరిపాటి. ఈ క్రమంలో జండా లయన్స్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంపాటలో కుమేత రామకృష్ణారెడ్డి కుమారుడు రవి కిరణ్ కుమార్ రెడ్డి లక్ష రూపాయల లడ్డును దక్కించుకున్నారు.

గణపతి పూజల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - సంబేపల్లి : సోమవారం రోజు సంబేపల్లి మండ లం నాగిరెడ్డిగారిపల్లి గ్రామం, వట్టంవారి పల్లిలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం దగ్గర కి ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు రాయచోటి నియోజకవర్గ టీడీపి నాయకులు శ్రీ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లా డుతూ రాయచోటి నియోజక వర్గ ప్రజలందరికీ గణనాథుడు మిమ్మల్ని అన్నివేళలా దీవిస్తూ. మీరు ఏ పని మొదలుపెట్టినా ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తయ్యేటట్లు చూడాలని ఆ మహాగణపతిని మన స్ఫూర్తిగా కోరుకుంటూ, సంబేపల్లి మండలం లో తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత . మొట్ట మొదటిగా కోటి 20 లక్షల రూపాయలతో నల్ల గంగమ్మ చుట్టూ సీసీ రోడ్లను వేయడం జరుగుతున్నదన్నారు. అలాగే గ్రామాలలో మౌలిక సదుపాయాలు గ్రామాలలో త్రాగునీటి సమస్యల పరిష్కారం చేయటమే వారి మొదటి ప్రాధాన్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో టీడీపీ మాజీ సర్పంచ్ నాగేశ్వర నాయుడు, టీడిపి యువ నాయకులు వేణుగోపాల్ నాయుడు, నరసింహ నాయుడు, సిద్ధారెడ్డి,మరియు టీడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

..సభ్యురాలిపై దాడి

(మొదటి పేజీ తరువాయి) ఎస్ ఎల్ ఎఫ్ నిధులు కాజేశారని, పొదుపు లెక్కలు తేల్చాలని, అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో కళ్యాణి పై కక్ష పెంచుకొని గత బుధవారం 4 వ తేదీన అనారోగ్యంతో ఉన్న కళ్యాణిని అనిమేటర్ నాగరాణి ఫోన్ చేసి మెప్మా కార్యాలయం వద్దకు రావాలని ఒత్తిడి చేసి బలవంతంగా కార్యాలయానికి పిలిపించుకుని తమపై అధికారులకు ఫిర్యాదు చేసినందుకు అంగన్వాడీ టీచర్ నాగరత్నమ్మ, నర్సుగా విధులు నిర్వహిస్తున్న అమరావతి మూకుమ్మడి దాడి చేశారు.కళ్యాణి తల్లి ఘటనా స్థలంలో ఉండటంతో కొంతమేర ప్రతిఘటించడంతో వారి దాడి నుంచి తప్పించుకొని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొంది పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అలాగే సోమవారం రాయచోటిలో గ్రీవెన్స్ నందు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బాధితురాలు కళ్యాణి మాట్లాడుతూ మేరీ గ్రూపులో జరుగుతున్న అక్రమాలపై గత రెండేళ్లుగా యానిమేటర్ నాగరాణి, సి.ఓ భాస్కర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అప్పటినుండి లీడర్లు తనపై కక్ష పెంచుకొని ముందస్తు ప్రణాళికతో గత నాలుగు రోజుల నుండి అనారోగ్యంతో ఉన్న తనను బలవంతంగా మెప్మా కార్యాలయానికి పిలిపించుకొని దాడి చేసి హత్యాయత్నం చేశారని ఆరోపించారు. తమ గ్రూపులో ఎంతోకాలంగా జరుగుతున్న అక్రమాలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని ఇతర డ్వాక్రా సంఘాలకు కనువిప్పు కలిగేలా వ్యవహరించాలని కోరారు.తనపై దాడికి పాల్పడ్డ అంగన్వాడీ టీచర్ కందుకూరి నాగరత్నమ్మ, రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న అమరావతి, మౌనికపై చర్యలు తీసుకోవాలని కోరారు.

భారీ ధర పలికిన వినాయకుని లడ్డు

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట మండల పరిధి లోని వినాయ క పర్వదిన పండుగ పురస్కరించుకొని మేకవారిపల్లె గ్రామంలో 30 కేజీల గణ నాధుని లడ్డు బుట్టా చిన్నయ్య కుమారుడు బుట్టా నరసిం హు లు వేలం పాటలో రెండు లక్షల యనభై వేలు) రూపా యలకు కైవసం చేసుకున్నారు. లడ్డు కైవసం చేసుకున్న బుట్టా నరసింహులు మాట్లాడుతూ వేలం పాటలో లడ్డు దక్కించు కోవడం అదృష్టంగా భావిస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ఆ లడ్డును ఊరేగింపుగా భక్తిశ్రద్ధల తో ఇంటికి తీసుకెళ్లి గ్రామంలో భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అలసత్వం వహిస్తే చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర- రాయచోటి : ప్రజా సమస్యల ఫిర్యాదుల వేదిక కార్యక్రమా నికి సంబంధించి ఎప్పటి కప్పుడు అర్జీదారుల న్యాయ పరమైన సమస్యల పట్ల అలసత్వం వహిస్తే సంబం ధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను హెచ్చరించారు. రాయచోటి కలెక్టరేట్లోని సమావేశ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలి. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగు తుంది. ప్రతి గ్రీవెన్సు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరి యస్‌గా పరిశీలిస్తుంది. కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను వంద శాతం పరిష్కరిం చాలి. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలి. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారు. వారి సమస్యను సావధా నంగా వినాలి. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్క రించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలి. చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం గుర్రంకొండ పాత ఇందిరమ్మ కాలనీకి చెందిన చెందిన దళితుడైన బుద్దపల్లి కదిర య్యకు ప్రభుత్వం మంజూరు చేసిన డీకేటీ భూమిని ఆక్రమించిన అగ్రవర్ణాలపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ, బాధిత దళిత కుటుంబ సభ్యులతో కలిసి, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి మండెం సుధీర్ కుమార్‌లు అన్నమయ్య జిల్లా ఇన్చార్జి డిఆర్ఓ రంగస్వామికి జిల్లా పోలీసు కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గుర్రంకొండ మండలం, గుర్రంకొండ టౌన్ పాత ఇందిరమ్మ కాలనీకి చెందిన బుద్దపల్లి కదిరయ్యకు 1961లో గుర్రంకొండ గ్రామ పొలంలో సర్వేనెంబర్ 522/3 నందు ఎకరా నాలుగు సెంట్లు విస్తీర్ణం గల ప్రభుత్వ భూమిని డీకేటీ పట్టాగా మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అయితే కదిరయ్య కుటుంబీకులను భూమి వద్దకు రానీయకుండా గుర్రం కొండకు చెందిన రహంతుల్లా బెదిరించడం జరిగిందని తెలిపారు. బాధిత దళిత కుటుంబ సభ్యులు అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, విచారించిన అప్పటి గుర్రంకొండ తహసిల్దారు రికార్డులన్నీ దళితుడైన కదిరయ్య పేరట ఉన్నా యని నిర్ధారించడం జరి గిందని తెలిపారు. ఈ క్రమంలో రహమతుల్లా నకిలీ డాక్యుమెంట్లతో హై కోర్టులో కేసు వేయగా, హైకోర్టు కేసును డిస్పోస్ చేయడం కూడా జరిగిం దని తెలిపారు. అనంతరం ఎలాగైనా సరే భూమి ని దళితులకు దక్కనీయకుండా చేయాలని, దురుద్దేశంతో ఎన్నికల కోడ్ ను ఆసరాగా చేసుకుని, రహమతుల్లా కుటుం బీకులు అక్రమంగా, దౌర్జన్యంగా దళితులకు చెందిన భూమిని చదును చేసి, టమోటా పంటను పెట్టి ఆక్రమించుకోవడం జరిగిందని తెలిపారు. కావున దళితుల సాగు భూమిని దౌర్జన్యంగా ఆక్రమించి సాగు చేయడమే కాకుండా, దళితులను చంపుతామని బెదిరిం పులకు పాల్పడుతున్న రహంతుల్లా కుటుంబీకులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని అధికారులను విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. విచారించి తగిన చర్యలు తీసుకుని బాధిత దళితులకు న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత కుటుంబ సభ్యులు రెడ్డయ్య, పాపులమ్మ దళిత హక్కుల పోరాట సమితి నేతలు పెద్ద గంగయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర సంబేపల్లి : సంబేపల్లి మండలం ప్రకాశ్ నగర్ కాలనీ గ్రామం,గొల్లపల్లె లో గత కొంతకాలంగా తాగునీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బంది పడుతుండడం తో గ్రామస్తులు ఈ విషయా న్ని రాష్ట్ర రవాణా , యువజన, క్రీడా శాఖ మంత్రి గౌరవనీయులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన మంత్రి ప్రత్యేక నిధులు తో ఆ గ్రామానికి సోమవారం బోరు వేయించడం జరి గింది ,మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరులు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ శ్రీ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సోమవారం ఆయన సంబేపల్లి పర్యటనలో భాగంగా ప్రకాశ్ నగర్ గ్రామము గొల్లపల్లె లో తాగునీటి కోసం ఏర్పాటుచేసిన బోరు వద్ద కొబ్బరికాయ కొట్టి బోర్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో మొదటి విడత నీటి సమస్య అధికంగా ఉన్న గ్రామాలను గుర్తించి ఆ గ్రామాలకు మంత్రి చొరవతో నియోజకవర్గ వ్యాప్తంగా బోర్లు వేయించి నీటి ఎద్దడిని పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

నిధుల సమాచారం ఇవ్వని ఎంపీడీవో

ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన మండల అధ్యక్షురాలు రమాదేవి

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు మం డల ఎంపిటీసీ మరియు జడ్పిటిసి ఎన్నికల తదుపరి ప్రభుత్వం నుండి వివిధ గ్రాంట్లు జనరల్ ఫండ్స్ వగైరా వాటిలో చేపట్టిన అభివృద్ధి పనులు వాటి వివరములు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో సుజాతమ్మును మండ లాధ్యక్షురాలు రమాదేవి సమాచారం అడి గితే సమాధానం చెప్పకుండా నీకేంది మేము చెప్పేది అంటూ నిర్లక్ష్యమైన సమాధానం చెప్ప డంతో ఈ విషయమై మండల అధ్యక్షురాలు ప్రజావాణిలో కడప జిల్లా జడ్పీ సీఈఓ సుధాకర్ రెడ్డికి ఎంపీడీవో సుజాతమ్మపై ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగస్తులు ప్రజాప్రతినిధుల పైన చిన్నచూపు చూడడం మంచిది కాదని మేము ప్రజా శ్రేయస్సు కోసమే పని పనిచేస్తున్నాము. మేము ఎప్పుడు ప్రజల మధ్యలో తిరిగేవాళ్ళము మమ్మల్ని ఎవరైనా ప్రజా ప్రతినిధు లైన సర్పంచులు, ఎంపీటీసీలు మండల గ్రాంట్ నిధులు పైన సమాచారం అడిగితే నేనేం సమాధానం చెప్పాలి అంటూ మండలాధ్యక్షురాలు రమాదేవి జడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి ముందర ఆవేదన వ్యక్తం చేసింది.

సర్వజన ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసిన కలెక్టరు శివశంకర్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల-కడప వెళ్లే మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసి సర్వజన ప్రభుత్వ వైద్యశాల (జిజిహెచ్, మెడికల్ కళాశాల)ను సోమవారం కలెక్టరు లోతేటి శివశంకర్ తనిఖీ చేశారు. అక్కడి జనరల్ హాస్పిటల్, టీచింగ్ హాస్పిటల్ లో మౌలిక సదుపాయాలు, ఓపి, ఐపి బ్లాకులు, ఎమర్జెన్సీ వార్డులతో పాటు.. పలు విభాగాల ను ఆయన పరిశీలించారు. ఏపీఎంఎస్ఐడిసి కల్పించే సదుపాయాలు, అలాగే వైద్య సిబ్బంది సంఖ్య తదితర వివరాలను సంబం ధిత ఆసుపత్రి సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడ ఉన్న రోగులతో వైద్య సదుపాయాలపై, వైద్యులు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలనందించాలని వైద్య సిబ్బంది, వైద్యులకు ఆయన సూచించారు.

అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర-అట్లూరు :బద్వేల్ నియోజక వర్గం లో నీ అన్ని మండలాల్లో వినాయక స్వామి నిమజ్జనం మహోత్సవం లో పాల్గొనే నేతలు, ప్రజలు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని బద్వేల్ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ క్లాస్ వన్ కాంట్రాక్టర్ మంచూరు. సూర్య నారాయణ రెడ్డి, మరో అట్లూరు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రైల్వే కాంట్రాక్టర్ బోవిళ్ల. నందగోపాల్ రెడ్డి లు చరవాణిలో పేర్కొన్నారు. అలాగే యువ కులు నిమజ్జనం కార్యక్రమం చేసేటప్పుడు నీటి కుంటల వద్ద చెరువుల వద్ద అలాగే టపాసులు పేల్చే సమయంలో మరియు రోడ్డుమీద వెళ్లేటప్పుడు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా భక్తి శ్రద్ధలతో దిగ్వి జయంగా వినాయకుని నిమగ్న కార్యక్రమం నిర్వహించుకోవాలని వారు తెలిపారు.

ఆటోమోటివ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌తో మిట్స్ ఒప్పందం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్,ఆటో మోటివ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కౌన్సిల్, న్యూ ఢిల్లీ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకునట్లు కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా కళాశాల లోని విద్యార్థులు మరియు అధ్యాపకులు ఆటోమోటివ్ రంగంలో నైపుణ్యం పెంపొందిచడానికి ఒక మంచి అవకాశం అన్నారు. దీని ద్వారా, ఆటోమోటివ్ సెక్టార్‌లో నైపుణ్యాభివృద్ధి యొక్క శిక్షణా కేంద్రాలు ఏర్పాటుచేయడం మరియు విద్యార్థులకు సర్టిఫికేషన్ కోర్సులకు యాక్సెస్‌తో సహా అనేక రకాల శిక్షణ కార్యక్రమాలను పెంపోందిస్తుందన్నారు. ప్రస్తుతం భారతదేశం అంతటా ఆటోమోటివ్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభత్వాలు ఎంతో దోహదపడుతున్నాయని ఆయన అన్నారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో అరిందమ్ లాహిరి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,ఆటోమోటివ్ స్కిల్స్ డెవలప మెంట్ కౌన్సిల్, కళాశాల గవర్నింగ్ బాడీ మెంబెర్ టి జి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సారథ్యంలోనే రాష్ట్రం అభివృద్ధి - చమర్తి జగన్ మోహన్ రాజు

విశాలాంధ్ర-రాజంపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేసిన రోజే జగన్ పతనానికి నాంది మొదలైందని తెలుగుదేశం పార్టీ పార్ల మెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం తన క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి టిడిపి కార్యకర్తకు ఇంటి పెద్దగా ఉన్న చంద్రబాబు నాయుడు గారిని అరెస్టు చేయడం ఎంత మూర్ఖపు చర్యయో 2024 సార్వ త్రిక ఎన్నికలలో తెలుసొచ్చిందన్నారు. టిడిపి కార్యకర్తలు తలుచు కుంటే ఎంత దారుణమైన పరాజయాన్ని రుచి చూపించగలరు జగన్ కు చూపించామన్నారు. భవిష్యత్తులో కూడా ఆంధ్ర రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని ఆయన తెలియ జేశారు. రాష్ట్రంలో విపత్తులు వచ్చినప్పుడు అధికార యంత్రాం గాన్ని ఎలా వినియోగించుకోవాలో చంద్రబాబును చూస్తే అర్థమవు తుందన్నారు. టిడిపి అధినేత ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతుంటే సైకో జగన్ రెడ్డి ప్రత్యర్థి పార్టీలను, ప్రజలను ఇబ్బందులకు గురి చేసేందుకే పని చేస్తుంటారని ఆయన చేసే కుటిల రాజకీయాలకు భవిష్యత్తులో కూడా ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదని ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,మాజీ రాష్ట్ర డైరెక్టర్ గుల్జార్ భాష,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ తుపాకుల అశోక్ కుమార్, కౌన్సిలర్ రాజేష్,సర్పంచ్ కోటయ్య నాయుడు,8వ వార్డు అధ్యక్షులు మన్నూరు పీరు సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

తొలి పూజ అందుకున్న గణనాథుడు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలో సోమవారం గణేష్ నిమజ్జనం సంద ర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద గణనాథుడికి తొలి పూజ చేయడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో పీలేరు పట్టణంలోని దాదాపు 82 మండపాలలో ఉన్న వినాయక విగ్ర హాలను వరుసగా నిలబెట్టి తొలుత శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద గణనాథుడికి తొలి పూజలు చేసి ఎటువంటి ఆటంకాలు కలగకూడదని, పట్టణ ప్రజలు అందరు బాగుండాలని కోరుకుంటు ఊరేగింపుగా తీసుకెళ్తారు. పీలేరు పట్టణంలోని ఆర్యవైశులు,టిడిపి,వైసిపి, జనసేన, బిజెపి, పట్టణ ప్రముఖులు, హిందు - ముస్లిం సోదరులు,వివిధ శాఖల అధికారులు అందరు ఐక్యంగా కలసి వారి సంయుక్త ఆధ్వర్యంలో గణనాథుడికి తొలి పూజను చేసి ఊరేగింపుగా తీసుకెళ్లారు. అక్కడున్న ఆర్యవైశు ్య సంఘం వారు మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పీలేరులో అంబరానంటిన గణేష్ నిమజ్జనం

విశాలాంధ్ర-పీలేరు: సోమవారం పీలేరు పట్టణంలోని 82 మండపాలలో గణేష్ వినాయక విగ్రహాల నిమజ్జనం అంగ రంగ వైభవంగా కొనసాగింది. తొలుత కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద తొలి పూజ అయిన తర్వాత వరుసగా వినా యక విగ్రహాలను ఊరేగింపుగా తీసు కళ్లారు. గతంలో లేకుండా ఈ ఏడాది కనివిని ఎరుగని రీతిలో ఆయా మండ పాల వినాయక విగ్రహాల ఊరేగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన డీజేలు పలువురిని ఆకట్టుకున్నాయి. అలాగే గణనాథుడు సైకిల్ తొక్కడం, అచ్చు ఏనుగనే ఏనుగు వచ్చేటట్లు బొమ్మలు ఏర్పాటు చేయడం, బళ్లారి డ్రమ్స్,కోలాటాలు, కేరళ నాట్యాలు, జై బోలో గణేష్ మహరాజ్ కీ జై అంటూ నినాదాలతో హోరెత్తి పీలేరు పట్టణంలోని ఎల్ బి ఎస్ రోడ్,మీదుగా ఊరేగింపుగా వినాయక విగ్రహాలను తీసుకొస్తూ స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఆర్ఎస్ఎస్ వారు ఏర్పాటు చేసిన గణేష్ భారీ మండపం వద్ద ఒక్కక్క వినాయక విగ్రహాల ప్రతిమల వద్ద పూల వర్షాలను కురిపించారు. అదే రీతిలో గణేష్ విగ్రహాలను నాలుగు కూడలి మీదుగా కడప రోడ్డు వైపు నుంచి స్థానిక అయ్యప్ప నాయిని చెరువు వద్ద నిమజ్జనం చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇంచార్జ్ డిఎస్పి సుధాకర్ పర్యవేక్షణలో ఇంచార్జ్ సీఐ రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పీలేరు అర్బన్ ఎస్సై బాలకృష్ణ నాయుడు అధ్యక్షతన దాదాపు 70 మంది పోలీసు బలగాలతో భారీ బందోబస్తులు ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనానికి అహర్నిశలు కృషి చేసిన పీలేరు అర్బన్ సీఐ బాలకృష్ణకు, ప్రముఖులు పార్టీల నాయకులు అభినందించారు.

శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి: జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-కలసపాడు : కడప జిల్లాలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు తెలిపారు సోమవారం ఆయన పోరు మామిళ్ల సర్కిల్ పరిది లోని కలసపాడు పోలీస్ స్టేషన్ ను అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు స్టేషన్ పరిధిలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా ఎర్రచందనం పై ప్రత్యేక టీం ఏర్పాటుచేసి ఎర్రచందనం అక్రమ రవాణాపై దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు అదేవిధంగా వినాయకచవితి పండుగ సందర్భంగా ప్రత్యేక ఎలాంటి ఆటంకాలు జరగకుండా పోలీసు సిబ్బందికి పలు సలహాలు సూచనలు యిచ్చామన్నారు ఈ కార్యక్రమంలో మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ,సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు యస్ ఐ చిరంజీవి పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య పరీక్షల సద్వినియోగంతో సురక్షిత మాతృత్వం :లక్ష్మీ

విశాలాంధ్ర-పీలేరు : గర్భిణీ కాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలపై నిర్ల క్ష్యం వహిస్తే ఆప్రభావం తల్లిబిడ్డపై చెడు ప్రభావం చూపే అవకాశం వుందని కావున తక్షణం స్పందిం చాల్సిన ఆవశ్యకతను గూర్చి పి హెచ్ సి తలుపుల వైద్యాధికారి డా: లక్ష్మి గర్భిణీలకు సూచన సలహాలిచ్చారు.సోమవారం పి.హెచ్.సి తలుపులలో నిర్వహించిన ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డా: లక్ష్మి గర్భిణీలకు పరీక్షలు నిర్వహించి సూచనలిచ్చారు.గర్భిణీ కాలములో తల్లియొక్క అనారోగ్య ప్రభావం ,పుట్టబోయే శిశువుపై చెడు ప్రభావం పడకుండా, మాత శిశు సంక్షేమం కోసం ఆరోగ్య పరీక్షలు పౌష్టికాహార మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రల ప్రయోజనాలను గర్భిణిలకు వివరించి, చెక్కెరవ్యాది, అధికరక్తపోటు,బరువు పెరుగుదల, రక్తహీనత,మొదలగు వ్యాధుల నిర్ధారణ పరీక్షలు ల్యాబ్ టేక్నీ షన్ కుమార్ సహకారంతో నిర్వహించి, అవసరమగు సూచన సలహాలుతో పాటు ఐరన్ ఫోలిక్ యాసిడ్, కాల్షియమ్,మాత్రలు పంపిని చేశారు. ఆరోగ్య పరీక్షలకు హాజరైన 23 మంది గర్భిణీ స్త్రీలకు బ్రెడ్డు,పండ్లు,పాలు పంచి పెట్టారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య,పర్యవేక్షకులు కృష్ణయ్య, కుసుమ, ఏయన్ యం.నాగవేణి,సిహెచ్ఓ ,కుముదా,ఆశా కార్యకర్తలు,గర్భిణిస్త్రీలు పాల్గొన్నారు.

వాల్మీకి ముదిరాజ్ సంఘానికి స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లిలో వాల్మీకి ముదిరాజ్ సంఘానికి భవన నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని సోమవారం తాసిల్దార్ లక్ష్మీప్రసన్నకు లక్కిరెడ్డిపల్లి మండల వాల్మీకి ముదిరాజ్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్య క్షుడు విజయ భాస్కర్,ప్రధాన కార్యదర్శి మద్దుల రామచంద్రయ్య, బిజెపి కృష్ణ, మూగి వెంకటరమణలుమాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండలంలో ముదిరాజులు,వాల్మీకులు అధిక సంఖ్యలో ఉన్నారని వాల్మీకి మహర్షి జయంతి,పూలే జయంతి, అంబేద్కర్ జయంతిలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు,సమావేశాలు నిర్వహించు కోవడానికి, అనువైన స్థలం లేక చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నామని మండల కేంద్రమైన లక్కి రెడ్డిపల్లిలో స్థలం కేటాయించాలని తాసిల్దారుని కోరినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో వెంకటకృష్ణయ్యె ఆర్.ఎన్.పి అదిశేఖర్, విశ్రాంతి ఉపాధ్యాయుడు ఆదినారాయణ,నాగరాజు, రామాం జనేయులు,నాగభూషణం,యోగాంజనేయులు,బాలు,మల్లయ్య,మహే ష్,శ్రీనివాసులు, రాజా, తదితరులు పాల్గొన్నారు.

వినాయక స్వామి మండపాలను దర్శించుకున్న టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి

విశాలాంధ్ర-రాజంపేట: వినాయక చవితి సందర్భంగా సోమ వారం రాజంపేట పరిధిలో అగ్రహారం, ఎగువ బసవయ్య గారి పల్లి, మేక వారి పల్లిలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపాలను రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం అగ్రహారంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వారి ఆదిత్యాన్ని స్వీకరించారు. ఈ సంద ర్భంగా అగ్రహారం, ఎగువ బసినయ్యగారిపల్లి, మేక వారి పల్లి, గ్రామ ప్రజలు సుగవాసి బాలసుబ్రమణ్యంను శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థప్రసా దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా అగ్రహారం, ఎగువ బసినయ్యగారిపల్లి, మేకవారి పల్లి, గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు విచ్చేసిన సుబ్రహ్మణ్యంను మేళ తాళాలతో బాణసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి రమణ,జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు,డాక్టర్ నవీన్, సంజీవ నాయుడు, శామీర్, గుగ్గిళ్ళ చంద్రమౌళి, సుధాకర్, అభిగారి గోపాల్, ఉమామహేశ్వర్, శ్రీధర్, వెంకటేశ్వర నాయుడు, బాప నయ్య నాయుడు, గంప శివ, మనీ, శివ, మేక నరసింహులు, మేక రమణ, పత్తిపాటి కుసుమకుమారి, వాణి వర్మ, సుదర్శన్, పాపయ్య, సుబ్రహ్మణ్యం, అంజి, శంకరయ్య, రాజగోపాల్, రవీంద్ర, గ్రామ ప్రజలు,భక్తులు, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మఠం ఇంచార్జి తహసీల్దారుగా రాజ సింహ నరేంద్ర

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల రెవిన్యూ ఇన్చార్జి తహశీల్దారుగా రాజ సింహ నరేంద్ర సోమవారం బాధ్యతలు చేపట్టారు జిల్లా కలెక్టర్ ఉత్తరాల మీదకు బ్రహ్మంగారిమఠం తాహశీల్దారుగా దామోదర్ రెడ్డి విజయవాడలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి వరదలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బ్రహ్మంగారిమఠం తాహశీల్దార్ అక్కడికి పంపియడంతో ఆయన స్థానాన్ని కి మైదుకూరు తాహ శీల్దార్ కొద్దిరోజులుగా బ్రహ్మంగారి మఠానికి ఇన్చార్జి తాహ శీల్దారుగా బాధ్యతలను జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నియమించి నట్లుగా ఆయన తెలిపారు ఈ కొద్ది రోజులు పాటు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తానని ఆయన తెలిపారు.

అన్యక్రాంతమైన ప్రభుత్వ, దేవుడు మాన్యం భూములను కాపాడండి

జిల్లా కలెక్టర్‌ను కోరిన సిపిఐ నేత టిఎల్ వెంకటేష్

విశాలాంధ్ర- పీలేరు: కె.వి.పల్లి మండలం మఠంపల్లి , తీతావా గుంటుపల్లిలో గ్రామంలో ఉన్న ప్రభుత్వ మరియు దేవుడు మన్యం భూములను కాపాడాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టీ ల్ వెంకటేష్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి అన్నమయ్య జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చి కోరడం జరిగింది. ఈ సందర్భంగా టిఎల్ వెంకటేష్ మాట్లాడుతూ మండలంలో ఈ రెండు గ్రామాలలో దేవుడు మన్యం. భూమి దాదాపు పదుల సంఖ్య ఎకరాలలో , ఉందని రికార్డులు చెబుతున్న అవి మాత్రం ఇతరుల ఆధీనంలో ఉండడం జరుగుతుందన్నారు గత ప్రభుత్వంలో కొంత భూమిని సర్వే నంబర్లు మార్చి ఆక్రమించుకుని వ్యాపారాలు చేయడం కూడా జరిగిందన్నారు. ప్రభుత్వ భూమి అయితే బడా బాబుల ఆక్రమించుకుని నకిలీ పత్రాలు సృష్టించుకుని యదేచ్ఛగా అనుభవించు కున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. మండల రెవెన్యూ అధికారులకు భూ ఆక్రమణల గురించి తెలిసిన ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండడం చాలా బాధాకరమన్నారు. తిమ్మాపురం గ్రామంలో దళితులకు ప్రభుత్వం ఇచ్చిన భూమిని సైతం బడా బాబు అక్షరాస్యత లేని నిరుపేద దళితుల దగ్గర లాక్కున్న పరిస్థితి ఉందన్నారు. ఈ విషయాలపై విచారణ జరిపి నిజానిజాలు తెలుసుకొని తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి , బేబీ, శ్రీనివాసులు పుల్లయ్య తదితరులు, పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడుగా సమీర్‌బాష

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 11వ పటాలంలో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న సమీర్‌బాషను జిల్లా నూతన జనవిజ్ఞానవేదిక అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. ఈ ఎంపిక కార్యక్రమం ఎస్‌వి ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన జనవిజ్ఞాన వేదిక జిల్లా వార్షికోత్సవంలో ఎంపిక జరిగింది. ఎంపిక కార్యక్రమంలో వైవీయూ ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి, ఎస్‌వి ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ పాల్గొన్నారు. సమీర్‌భాష 2008లో జనవిజ్ఞాన వేదిక వేంపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా ప్రారంభించి వేంపల్లి, ఒంటిమిట్ట పలుచోట్ల విధులు నిర్వహిస్తు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా దెయ్యాలు, భూతాలు వంటి వాటిపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు జాతీయ దృక్ఫథాన్ని పెంపొందించే విధంగా ముందుకు వెళుతున్నారు. జనవిజ్ఞాన వేదికలో వివిద స్థాయిలో పనిచేసి ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ఎంపికైన సమీర్‌భాషను జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు రఘునాధ్‌రెడ్డి, దేవదత్తం, తవ్వా సురేష్, మరికొంతమంది అభినందనలు తెలిపారు.

ఘనంగా గణేష్ నిమజ్జనం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పట్టణంలోని మూడవరోజు సోమవారం గణేష్ నిమజ్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. దాదాపు 30 విగ్రహాలు నిమజ్జనం చేశారు. పోరుమామిళ్ల పట్టణంలో వైశ్య బజార్, శ్రీరామ్ నగర్, చిదానంద నగర్, రెడ్డి నగర్ కొత్త వీధి, మూల వీధి, తంబాబావి వీధి, కొత్త వీధి తదితర వీధులలో కొలువైన విగ్రహాలను టపాసులు, బ్యాండు మేళాలు, డిజెలతో ఊరేగింపుగా పట్టణంలోని పెద్ద మలకత్తువ దగ్గర విగ్రహాలను నిమజ్జనం చేశారు. విగ్రహ ఊరేగింపు కార్యక్రమంలో యువత మరియు మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని తమ ఉత్సాహాన్ని చూపారు. మలకత్తువ వద్ద నిమజ్జన కార్యక్రమంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బారికేడ్లు, లైటింగ్ ఏర్పాటు చేశారు.

ప్రజలకు పోలీసులకు మధ్య స్నేహభావం కలిగి ఉండాలి

మఠం పోలీస్ స్టేషన్ అకస్మిక తనిఖీని చేపట్టిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం : ప్రజలతో పోలీస్ అధికారులు స్నేహ భావంతో కలిసి ప్రజలను మంచి మార్గంలో ఉండే విధంగా మంచిఉద్దేశంతో ఉండే విధంగా చూడాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు సోమవారం మైదుకూరు డివిజన్ పరిధిలో ఉన్న స్థానికబ్రహ్మంగారిమఠం పోలీస్ స్టేషన్లను అస్మిక తనికి చేపట్టి అనంతరం రికార్డును పరిశీలించి అధికారులకు పలు సూచనలను సూచించారు ప్రజలకు సేవ భావాలతో స్నేహభావంతో కలిసివలసి ఉండాలని ప్రజలకు పోలీసులు పైన నమ్మకం ఉండే విధంగా చూడాలని ప్రజలను మంచి మార్గంలో చెడు ఆలోచనలకు దూరంగా ఉండే విధంగా వారిని మలుచుకోవాలని ప్రజలు చెడు మార్గంలో లేకుండా చూడాలని జిల్లా వ్యాప్తంగా నేరాలను తగ్గించే విధంగా చూస్తున్నామని ప్రతి డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లను అధికారులు ప్రజాసేవలో ఉండే విధంగా చూడాలని ప్రజలకు పోలీసులు మంచి సంబంధాలు కలిగి ప్రజలకు పోలీసులు పైన నమ్మకం ఉండే విధంగా కలిగి ఉండాలని నేరాలపై నేరస్తులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని గ్రామీణ ప్రాంతాలలో అసాంఘిక కార్యక్రమాలకు ప్రజలు దూరంగా ఉండే విధంగా చూడాలని గంజాయి డ్రగ్స్,మాఫియా మద్యంపై ప్రత్యేకంగా నిఘ పెట్టామని పాత నేరస్థలపై ప్రత్యేక దృష్టి ఉంటుందని ప్రతి మండలంపై పోలీస్ నిఘా ఉంటుందని ప్రస్తుతం వినాయక చవితి ప్రశాంతంగా జరుపుకుంటున్నారని నిమిజ్జానికి విఘ్నేశ్వరుని తరలించకడ ఎలాంటి సంఘటన జరగకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని ప్రస్తుతం బ్రహ్మంగారిమఠం బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ విఘ్నేశ్వరుని నిమగ్నానికి గ్రామీణ ప్రాంతాల నుండి తరలించే విగ్రహాలు పైన సమాచారాన్ని మైదుకూరు డిఎస్పి సీఐ పర్యవేక్షణలో బ్రహ్మంగారిమఠం ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిమజ్జానికి తరలించే విగ్నేశ్వరుని విగ్రహాలను బ్రహ్మ సాగర్ వద్ద గట్టి బందోబస్తు ఏర్పాట్లతో పాటు ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. పలుగురోళ్లపల్లె చెరువు సమీపం, రేకలకుంట బ్రహ్మ సాగర్ వివరించారు ప్రజలు కూడా పోలీసులకు సహకరించి పోలీసు శాఖ నిబంధనలను పాటించే విధంగా చూడాలని చట్టాన్ని ఎవరు చేతిలోకి తీసుకోవద్దని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు డిఎస్పి, రాజేంద్రప్రసాద్ మైదుకూరు రూలర్ సిఐ శివశంకర్ బ్రహ్మంగారిమఠం ఎస్సై చంద్రశేఖర్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన సగిలి రవిబాబు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని పలుగు రాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మెడికల్ అడిషనల్ అధికారి సగిలి రవిబాబు అస్మిక తనిఖీని చేపట్టారు స్థానిక వైద్యాధికారి ఝాన్సీ కలిసి ఆధ్వర్యం లో బియ్యం ఎస్ఎంఎ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మెడికల్ అడిషనల్ డి. ఎం.అండ్. హెచ్.ఓ జిల్లా అధికారి రవిబాబు అస్మిక తనిఖీ చేపట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రికార్డులు చేపట్టారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ప్రజలతో ఆయన ముచ్చటించారు హాస్పటల్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్ష భావనలతో ప్రజలు ఆరోగ్యంగా ఉండే విధంగా విష జ్వరాలు జాగ్రత్తలు పాటించాలని వాళ్లు సూచనలను వారికి సూచించారు. అనంతరం ఆస్పత్రికి వచ్చిన ప్రజలతో ఆయన మాట్లాడుతూ సిబ్బంది పని తీరుపై ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు.గర్భవతి ఉన్నపుడు తినవలసిన ఆహారం,తీసుకోవలసిన జాగ్రత్తలు, ఐరన్ , ఆల్బెండజోల్.జింక్ టాబ్లెట్స్ తీసు కోవడం వల్ల కలిగే ఉపయోగాలు, పాలు, గుడ్డు , ఆకుకూరలు, కూరగాయలు, తీసుకోవాలని వాటి వల్ల కలిగే ఉపయోగాలు గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఓ పీరయ్య వెంకటసుబ్బమ్మ, పీహెచ్ఎన్ .స్టాప్ నర్స్ వారి సిబ్బంది ఫార్మసిస్ట్. ల్యాబ్ టెక్నీషియన్. మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

ఘనంగా గణనాథుని నిమజ్జన కార్యక్రమాలు

విశాలాంధ్ర-ఖాజీపేట : మండల పరిధిలోని గ్రామాలలో గత మూడు రోజులుగా పూజలు అందుకుంటున్న గణపయ్యలు సోమవారం నిమజ్జనానికి బయలుదేరారు. వినాయక చవితి సందర్భంగా ప్రతిష్టించిన గణపతి విగ్రహాలను మండల పరిధిలోని తదితర గ్రామాలలో పూజలు అందుకుంటున్న గణపయ్యలు బాణ సంచారం పేల్చుతూ చిన్నారుల కేరింతల, డిజె డాన్స్ లు, కోలాటాలు మధ్య ఓ బొజ్జ గణపయ్య ఏట్లో పడితే ఎన్నాళ్ళకొస్తా అంటూ గణపతి పప్పా మోరియా జై బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ నిమజ్జనానికి బయలుదేరారు.మండల వ్యాప్తంగా దాదాపు 130 విగ్రహాలను ఏర్పాటు చేయగా సోమవారం రాత్రికి 90 విగ్రహాల వరకు నిమజ్జనం చేసినట్లుసమాచారం. మండల పరిధిలోని పలు గ్రామాల్లోని కలిసిన వినాయక విగ్రహాలను స్థానిక కుందూ నదితోపాటు ఆంజనేయ కొట్టాల చెరువులో రావుల పల్లె చెరువులోనూ నిమజ్జనానికి తరలించారు. పలు గ్రామాలలో విగ్రహాల మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లడ్డు వేలం పాటలో అత్యధికంగా ఖాజీపేట మండలం ఏటూరు గ్రామంలో బొగ్గుల దామోదర్ రెడ్డి రూ.1,04,000 సొంతం చేసుకున్నాడు. దుంపలగట్టు గ్రామంలో వినాయకుని చేతిలో లడ్డును మల్లెం అరుణ్ కుమార్ రెడ్డి రూ.72000 పాడి సొంతం చేసుకున్నాడు, ఏటూరు గ్రామంలో మూల ముని కుమార్ రెడ్డి రూ.66000 లడ్డును సొంతం చేసుకున్నాడు. ఆంజనేయ కొట్టాల చెరువు వద్ద ఎలాంటి అపశృతులు జరగకుండా ఖాజీపేట పోలీసులు ప్రతాప్ రెడ్డి, చిన్న సుబ్బయ్యలు విది నిర్వహణలో పాల్గొన్నారు.

అట్లూరులో వైభవంగా గణేష్ నిమజ్జనం..అన్నదానం

విశాలాంధ్ర -అట్లూరు: మండలంలో సోమవారం గణేష్ నిమజ్జన కార్యక్రమం వైభవంగా ఉత్సాహంగా జరిగింది .మూడు రోజులపాటు పూజలు నిర్వహించి మధ్యాహ్నం గ్రామ గ్రామాన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఊరేగింపుగా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించారు .ఊరేగింపు కార్యక్రమంలో పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ యువకులు రంగులు చల్లుకుంటూ మేల తాళాల మధ్య ఊరేగింపు కార్యక్రమం జరిగింది. కొండూరు కొత్తకోటపాడు కాలనీలో వైసిపి మండల నాయకుడు దున్నుతల. రాజగోపాల్ రెడ్డి బ్రదర్ బాలకృష్ణారెడ్డి ల ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమము భారీ స్థాయిలో నిర్వహించారు. లడ్డు వేలం పాటలో శివా రెడ్డి 10016 రూపాయలకు స్వామి వారి లడ్డు ను దక్కించుకున్నారు. అనంతరం ప్రైజ్ మనీలను రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.స్వామివారి నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కులుకు భజన కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి సిద్ధవటంలోని పెన్నా నది లో విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లెంవెంకట నర్సారెడ్డి , వంశీ కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి యువకులు పాల్గొన్నారు.

288 బస్తాలు చౌకబియ్యం స్వాధీనం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఏపీ16-టిజె-6219 నెంబరు గల లారీలో 258 బస్తాల పీడీఎస్ బియ్యం, 30 బస్తాలు పీడీఎస్ నూకలు మొత్తంగా 13,680 కేజీలు రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకున్నట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. స్థానిక రైల్వేస్టేషన్, వినాయకనగర్ ప్రాంతంలో లారీలో తరలుతున్న బియ్యాన్ని, వాహనాన్ని స్వాధీనపరచుకున్నట్లు విజిలెన్స్ సీఐ బాష తెలిపారు. ఎర్రగుంట్ల మండల డిప్యూటీ తాహసీల్దార్ తేజశ్వి, ఇతర సిబ్బందితో కలిసి వాహనాన్ని తనిఖీ చేయగా అందులో అక్రమంగా బియ్యం తరలుతున్నట్లు గుర్తించామన్నారు. అందిన సమాచారం మేరకు కడప రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఆదేశాలతో ఈ తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారి గంగాధర్‌రెడ్డి, ఎఫ్ఆర్‌ఓ మురళీకృష్ణ, పీసీ రంతుబాష, వీఆర్‌ఓ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమంగా సేకరించినా తరలించినా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

వరద బాధితులకు డ్రైవర్లు యూనియన్ సహాయం

విశాలాంధ్ర -ముద్దనూరు : విజయవాడ వరద భదితుల సహాయార్థం ముద్దనూరు డ్రైవర్లు యూనియన్ అసోసియేషన్ తరపున రూ. 5600 నగదు సంబధిత అధికారులకు పంపమని డ్రైవర్లు యూనియన్ అభ్యారుత్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్థం సాయం చేయడం ఎంతో శుభపరిణామం అని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత

ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర–మదనపల్లి : పట్టణ ప్రజల సమస్యల పరిష్కా రానికి తొలి ప్రాధా న్యత నిస్తున్న ట్లు ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం చేశారు. సోమవారం పట్టణం లోని ఇందిరానగర్ నందు విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కా రించాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మె ల్యే మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. ముఖ్యంగా ఇందిరానగర్ మురుగునీటి కాలువలు, తాగునీటి సమస్యలు ఉన్నట్లు ప్రజలు తెలిపారని, తాగునీటిని ప్రతి నాలుగు రోజులకు ఒకసారి వదలాలని మున్సిపల్ అధికారు లను ఆదేశించారు. అదేవిధంగా సచివాలయ సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి అవసర మైన సేవలను అందించాలన్నారు. . ప్రజలకు ఏ సమస్య వచ్చినా తనను నేరుగా సంప్రదించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిమజ్జనానికి చెరువులను పరిశీలిస్తున్న ఎస్ఐ

విశాలాంధ్ర– రామాపురం: మండలంలో వినాయక చవితి పం డుగ సంద ర్భంగా ఆయా గ్రామాలలో వినాయక కమిటీ సభ్యులు గ్రామాలలో విగ్రహాలను ఏర్పాటు చేశారని. విగ్రహం నిమజ్జనానికి గ్రామ చివరలో వున్న చెరువులను సోమవారం రామాపురం ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినా యక కమిటీ సభ్యులు వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేటపుడు గ్రామ శివారులో ఉన్న చెరువులలో లోనే నిమజ్జనం చేయాలని దూర ప్రాంతాలకు తీసుకువెళ్లదని ఆయన వారికి సూచించారు. ఒకవేళ ఆయా గ్రామాల్లో పరిధిలోని చెరువు లలో నీళ్ళు లేకుండా ఉంటే ఇతర గ్రామాలలోకి వెళ్లాలన్నా రు. నిమజ్జనం చేసేటప్పుడు చిన్న పిల్లలను చెరువు వద్దకు పోనికుండా జాగ్రత్త తీసుకోవాల న్నారు. బొమ్మల కింద ఎవరు గాని ఉండకూడ దన్నారు .ఊరేగింపు చేసేటప్పుడు విద్యుత్ తీగల తగలకుండా కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని. తగు సూచనలు సలహాలు ఇచ్చారు. వినాయక విగ్రహాలను నిమజ్జనం జరిగేటప్పుడు కమిటీ సభ్యులు దగ్గర ఉండి జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.

వక్ఫ్ బోర్డ్ ఆస్తులు వక్ఫ్ బోర్డ్ పరిధిలోనే ఉండాలి: ఆప్

విశాలాంధ్ర–వేంపల్లి: వక్ఫ్ బోర్డ్ ఆస్తులు వక్ఫ్ బోర్డు పరిధి లోని ఉండా లని, అలాగే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన బిల్లును వ్యతిరేకిస్తున్నామని ఆమ్ఆద్మీపార్టీ కడప జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా పేర్కొన్నారు. కడప జిల్లా వేంపల్లి పట్టణంలో కేంద్రం తెచ్చిన వక్ఫ్బోర్డ్ రద్దు బిల్లుకు వ్యతిరేకం గా ఆన్లైన్ పద్ధతిలో ప్రజలకు అవగాహనపరిచి మాకు వక్ఫ్బోర్డ్ కావాలని కోరుకుంటూ మద్దతు తెలుపుతున్నా మన్నారు ఈసందర్భంగా రహమతుల్లా మాట్లాడుతూ ఇటీవలకేంద్ర లోని బీజేపీప్రభుత్వం దేశవ్యాప్తంగా ముస్లింల కు సంబం ధించిన వక్ఫ్బోర్డ్ ఆస్తులను కేంద్ర ప్రభుత్వంలోకి కలుపుకునేం దుకు వక్ఫ్బోర్డు రద్దుచేస్తూ తెచ్చిన బిల్లును కేంద్రం రద్దు చేయాలంటూ పార్లమెంట్లో ప్రతిపక్ష పార్టీలైనటువంటి ఇండియన్ అలైన్స్ కూటమిలోని 28పార్టీల ఎంపీ లు వ్యతిరేకిస్తుంటే దేశవ్యాప్తంగా ముస్లిం యొక్క హక్కులను కాలరాసే విధంగా కేంద్ర బిజెపి ప్రవర్తిస్తుందన్నారు. ఇలాంటి నియంత కేంద్ర ప్రభుత్వాన్ని తిప్పి కొట్టే విధంగా భారతదేశ ప్రతి పౌరుడు ఈబిల్లును వ్యతిరేకంగా రిజెక్ట్ ది వక్ఫ్బోర్డ్ బిల్లు అని అన్ని గ్రూప్ ల్లో ఉన్న బ్లూరంగులో ఉన్న లింకు ని క్లిక్ చేసి తమపేరు ఇమెయిల్ ద్వారా పార్లమెంట్ సెషన్ కు పంపాలన్నారు. .

మహిళలకు ముగ్గుల పోటీలు

విజేతలకు బహుమతులు– ఆకట్టుకున్న కామెడీ షో

విశేష పూజలందుకుంటున్న గణనాధుడు



విశాలాంధ్ర–యర్రగుంట్ల : స్వాగత ద్వారాలు, విద్యుత్దీపాల అలంకరణలు, విశేష పుష్పా లంకరణలతో వినాయకుడి మండ పం శోభాయ మానం గా కనువిందు చేస్తోం ది. స్థానిక కడప రోడ్డులోని సాయి నగర్–2లో కొలువుదీరిన గణనాధుడు భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్నారు. పూజలకై ఇతర ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా పుష్పాదులు తెప్పిం చారు. ఉత్సవాల నేపథ్యంలో కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వీరు రాత్రి, పగలు మండపం వద్దనే ఉంటూ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నా రు. ప్రతిరోజు భక్తులకు అల్పాహారం అందిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు స్థానికులను అలరింపచేస్తు న్నాయి. జబర్దస్త్ కామెడీ షోకు చెందిన పలువురు కమెడియన్లు సోమవారం రాత్రి ఇక్కడ ప్రదర్శించిన కామెడీ షో భక్తులను ఓలలాడించింది. గణనాధుడి నిమజ్జన కార్యక్రమాన్ని ఈ నెల 11వ తేదీన (బుధవారం) అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. పెద్ద ఎత్తున అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహిం చేందుకు చర్యలు తీసుకున్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు:

సోమవారం నిర్వహిం చిన ముగ్గుల పోటీలలో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను కనబర చేందుకు ఉత్సాహం చూపారు. అనంతరం విజేతల కు బహుమతులు ను అందజేశా రు. మొదటి బహుమతిని లక్ష్మీతేజ, వెన్నెల కైవసం చేసు కోగా సాయిలక్ష్మీ, హరిత ద్వితీయ బహుమతి, పద్మావతి, ప్రసన్న మూడవ బహుమతిని దక్కించుకున్నారు. రంగవల్లులు స్థానికులను కనువిందు చేశాయి.

ప్రభుత్వం మారిన చక్రం తిప్పుతున్న కాంట్రాక్టర్

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ప్రభుత్వం మారినా విద్యుత్ శాఖలో ఒక కాంట్రాక్టర్ చక్రం తిప్పుతూ అధికారులను సైతం తాను చెప్పినట్లు వినకుంటే బదిలీ చేయిస్తానని హుకుం జారీ చేస్తూ తన పనులను చక్కబెట్టు కుంటున్నారు. విద్యుత్ శాఖలో చిన్న చిన్న కాంట్రాక్ట్ పనులు చేసుకుంటూ గతంలో పనులు చేసిన సదరు కాంట్రా క్టర్ పోల్స్కు కంకర చెడ్డ వేయకుం డా పోల్స్ ఒరిగిన సందర్భాలు కూడ ఉన్నాయి. ఆనాడు ఎంక్వయిరీ చేసిన ప్పటికి అధికారుల చేతులు తడప డంతో ఆ కాంట్రాక్టర్పై చర్యలు లేకుండా తప్పించుకున్న సందర్భాలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో కాంట్రాక్ట్ పనులలో కోట్లు గడించిన సదరు కాంట్రాక్టర్ ప్రభుత్వం మారినప్పటికి విద్యుత్ శాఖ కార్యాలయంలోని అధికారులను తాను చెప్పినట్లు వినకపోతే బదిలీ చేయిస్తానంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తూ కార్యాలయాన్ని తన చెప్పు చేతలలో పెట్టుకోవడం అనవాయితీగా మారిం ది. విద్యుత్ శాఖ టెండర్లను సైతం తన పేరు మీద వేసుకొని పనులు చేసుకొంది అని చిన్న చిన్న కాంట్రాక్టర్లను బెదిరిస్తూ తన చేతివా టం ప్రదర్శిస్తున్నారు. సదరు కాంట్రా క్టర్ చేసిన పనులపై ఉన్నతాధికారులు సర్వే జరిపి నాసిరకంగా పనులు చేశారా లేదా అని ఆరా తీయాలని చిరు కాంట్రాక్టర్లు కోరుతున్నారు.

సాగులో ఉన్న భూమిని దౌర్జన్యంగా ఆక్రమించారు

మా ప్రాణాలకు పోలీసులు రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర – జమ్మలమడుగు : జమ్మల మడుగు మండలంలో గండికోట కొట్టాలపల్లి గ్రామ సర్వే నెంబర్ 579 లో గత 12 సంవత్సరాల నుండి 5 ఎకరాల 41 సెంట్ల భూమిని సాగు చేస్తూ జీవనం గడుపుతున్నామని,తమ భూమిని అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు దౌర్జ న్యంగా ఆక్రమించారని బాధితులు రోటికాడి జయలక్ష్మి, రామకృష్ణ లు వాపోయారు. సోమవారం జమ్మలమడుగు పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ గత 12 సంవత్సరాల క్రితం ప్రభుత్వం వారు ఇచ్చిన భూమి ని కొండ గట్టలను చదును చేసుకుని తయారు చేసుకున్నా మన్నారు. వ్యవసాయానికి అనుకూలంగా భూమిని తయారు చేసేందుకు దాదాపు 30 లక్షల రూపాయలు తాము ఆ భూమి పై ఖర్చు చేశామన్నారు. ఎన్నో వ్యయప్రయాసాలను భరించి ఆ భూమిలో సాగు చేస్తున్నామని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి తమ భూమి పై వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు దౌర్జన్యాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ సాగు భూమిలో రెండు బోర్లను సైతం వేసుకొని నీటి సౌకర్యం కల్పించామని, దానిని ఓర్వని కొందరు వ్యక్తులు ట్రాన్సా ర్మర్ లను సైతం చోరీ చేసి ఎత్తుకు వెళ్లారని తెలిపారు. ఆ భూమికి చుట్టూ ప్రహరీ నిర్మించుకొని వ్యవసా యం చేసుకొని జీవనం సాగిచుచు న్నామన్నారు. గత కొన్ని నెలలుగా నా భర్త రామకృష్ణ అనారోగ్యం వలన కర్నూల్ ఆసుపత్రిలో ఉండడంతో దీనిని ఆసరాగా తీసుకుని కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా భూమిని ఆక్రమించారని ఆవేదన వ్యక్తం చేశారు.

సదరు వ్యక్తులు మేము భూమి వద్దకు వస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని, పోలీస్ వారు తమకు రక్షణ కల్పించాలని వేడుకున్నారు. దౌర్జన్యంగా తమ భూమి ఆక్రమించుకున్న వారి నుండి తమకు ప్రాణహాని ఉందని, పోలీస్ వారు తక్షణమే తమకు రక్షణ కల్పించాలని అన్నారు. అక్రమార్కులు గత వైసీపీ ప్రభుత్వంలో తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేసారని, తమ ఆస్తులపై దాడి చేసి, మా ఆయన రామకృష్ణ ను కొట్టడం కూడా జరిగిందన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, పోలీస్ అధికారులు అక్రమార్కుల పై చర్యలు కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ట్రిపుల్ఐటీ విద్యార్థులు

విశాలాంధ్ర–వేంపల్లి: రాష్ట్రస్థాయిలో నిర్వహించే పవర్లిఫ్టింగ్ పోటీలకు ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ విద్యార్థు లు ఎంపికైనట్లు డైరెక్టర్ కుమార స్వామిగుప్తా తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎంపికైన వారిలో ఐదు మంది విద్యార్థినీలు, ఐదు మంది విద్యార్థులు ఉన్నారన్నారు. ఈ నెల 14, 15వ తేదీల్లో కోనసీమలో జరుగ బోయే పోటీలకు కడప జిల్లా జట్టు తరుపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచి విజయం సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్ : ఆపద లో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలని 30 ఆంధ్రా బెటా లియన్ కమాండింగ్ అధికారి కల్నల్ సూర్యనారాయణ మూర్తి అన్నారు. కడప నగరంలోని తెలుగు గంగ కాలనీ లో నిర్వహిస్తున్న కంబైండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ (సి.ఏ.టి.సి)లో భాగం గా సోమవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా క్యాంపు కమాండింగ్ అధికారి కల్నల్ సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రతి ఆరోగ్యవంతమైన పౌరుడు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని అన్నారు. అంతే కాకుండా ఈ కార్యక్రమంలో 30 మంది క్యాడెట్లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కడప ప్రభుత్వ వైద్య శాల బ్లడ్ బ్యాంక్ నిర్వహణ అధికారి ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్, క్యాంపు డిప్యూటీ కమాండెంట్ లెఫ్టినెంట్ డాక్టర్ నీలయ్య, ఎన్.సి.సి అధికారులు లెఫ్టినెం ట్ మహేష్, శివరాం, గంగాధర్, నాగ రాజు నాయక్, స్వామినాథ్ పరేడ్ శిక్ష కులు సుబేదార్ మేజర్ అనిల్ కుమార్, సి.ఎల్.ఎన్. రెడ్డి, కొండారెడ్డి, బస్నెట్ మొదలైన వారు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ల పట్టివేత

విశాలాంధ్ర–పులివెందుల: పులివెం దుల నియోజకవర్గం లింగాల మండ లం పార్నపల్లె నుంచి బెంగళూరుకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక టిప్పర్లను సోమవారం పోలీసు లు పట్టుకున్నారు. ప్రతి రోజు పార్నపల్లె నుంచి బెంగళూరుకు 10టిప్పర్ల ఇసుక అక్రమ రవాణవుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో పోలీసులు బెంగళూరు వెళ్తున్న రెండు టిప్పర్లను పట్టుకుని వాటిని స్టేషన్కు తరలించారు. ఈ ఇసుక రవాణా గురించి టిప్పర్ల డ్రైవర్లను విచారిస్తున్నట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు వెలువడాల్సి ఉంది.